ప్రజాజ్యోతి
బుధవారం । 24। ఏప్రిల్ । 2024
ఖమ్మం

పాత కమలాపురంలో ముగిసిన

# నాభి శిల, ధ్వజస్తంభం పూజ, ముత్యాలమ్మ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమాలు

## భారీగా తరలివచ్చిన భక్తులు, ప్రజలు

కారేపల్లి,ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మహా పూర్ణావతి తో సోమవారం సాయంత్రం వరకు కనుల పండగగా అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి.

### గ్రామంలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి నాభి శిల

(బొడ్రాయి), మక్తకేశ్వరి, ముత్యాలమ్మ, రణపోతురాజుల స్థిర యంత్ర ప్రాణ ప్రతిష్ట చేపట్టేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు, గ్రామమంతా భక్తి భావంతో దద్దరిల్లింది. చల్లా శ్రీరామ శాస్త్రి ఆధ్వర్యంలో కే సాయికుమార్ శర్మ పూజారుల బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. సోమవారం విగ్రహమూర్తులకు







పంచామృత స్థానాలు, యంత్ర ప్రాణ ప్రతిష్ట, జపం శ్రీ రుద్ర నమక చమక హోమం, బొడ్రాయి, ముత్యాలమ్మ మూర్తులకు సంబంధించిన హోమం, బీజన్ వ్యాస ధాతున్యాస, గర్తన్యాస యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ట స్థాపనలు, విగ్రహమూర్తులకు నేత్రో సమ్మేళనం ధేను దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన కోటి అప్పారావు సరస్వతి, కోటికిరణ్ అనురాధ, తాళ్లూరి రాంప్రసాద్ రజిని, డాక్టర్ మల్లెల వెంకటేశ్వర్లు దంపతులతో పాటు మిగతా 2లో

# నైతిక ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు

## నిర్వహించిన అదనపు డిఆర్డీఓ

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:




ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని అదనపు డిఆర్డీఓ నూరొద్దీన్ తెలిపారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల సమాఖ్య సమావేశాలు ఏర్పాటుచేసి, మహిళా సభ్యులకు ఓటు హక్కు వినియోగం, నైతిక ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బోనకల్, వైరా, నేలకొండపల్లి, సత్తుపల్లి మండలాల్లో సమావేశాలు నిర్వహించి, ఓటుహక్కు పై అవగాహన, చైతన్యం కల్పించినట్లు ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడివో లు, ఆర్పిలు, ఏపీఎంలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకున్న కూలీలకు శుభాకాంక్షలు

## తెలిపిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నందు 2024- 25 సంవత్సరము లలో మొదటి నెలలోని ఈ ఒక్క రోజే లక్ష మంది ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకున్నందున వారికి జిల్లా కలెక్టర్ వి పి గౌతం శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో %వీ+చీ=జు+ూ% సిబ్బంది పనిచేసి జిల్లాలోని జాబ్ కార్డు మిగతా 2లో



# అసంపూర్తిగా అంగన్వాడి భవన నిర్మాణం 2013 నిలిచిపోయిన నిర్మాణం

## పట్టించుకోని ఐసిడిఎస్,మండల ప్రభుత్వ అధికారులు

బోనకల్,ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:









మండల పరిధిలోని చిన్నబీర వల్లి గ్రామపంచాయతీ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అంగన్వాడీ కేంద్రం-2ను గత 10 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టి గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు.ప్రభుత్వ యొక్క లక్ష్యం కేజీ టు పీజీ విద్యలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు కూడా ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉండాలని బృహత్తరమైన కార్యక్రమం జరిగినప్పటికీ అది నీరుగారి పోతుంది.నేటికీ అది ప్రారంభం కాకుండానే శిధిలావస్థకు చేరే విధంగా ఉంది ఇప్పటివరకు దీనిని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల అంగన్వాడి కేంద్రం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా నిలిచింది ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు,చిన్నారి పిల్లలకు అందుబాటులోకి తీసుకురాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### పంచాయతీరాజ్ ఏఈ వివరణ:

గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని,ప్రస్తుతం ఆ అంగన్వాడి కేంద్రంనకు 5 లక్షల రూపాయలకు ఎస్టిమేషన్ వేసి పంపించాము మంజూరు రాగానే పనులు పూర్తి చేస్తామని పోలీస్ నిఘా న్యూస్ కు వివరణ ఇచ్చారు సిడిపిఓ వివరణ:గతంలో వచ్చిన నిధులు సరిపోక నిర్మాణ పనులు ఆపిన గత కాంట్రాక్టర్ తిరిగి రీ ఎస్టిమేట్ మేట్ వేసి 5 లక్షల రూపాయలు మంజూరు కొరకు పంపినట్లు తెలిపారు అవి మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

# పలు కుటుంబాలకు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక సాయం

కారేపల్లి, ఏప్రిల్23, ప్రజా జ్యోతి:



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన బట్టు చంద్రకళ,భరత్ నగర్ కాలనీ మైప వీరయ్య,దాసరి భద్రయ్య కుటుంబాలకి మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ తుఫాను ప్రభావంతో బట్టు చంద్రకళ ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం తడిసి ముద్దయినాయి.మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆర్థిక పరిస్థితి సరిగా లేని ఆ కుటుంబాలకి గౌసుద్దీన్ ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో దోమ్మేన రవీందర్,ఎండి కలియుల్లా ఖాన్,సోమందుల నాగరాజు,సావిత్రి,సమ్మయ్య, వెంకన్న, నాగేశ్వరరావు, ముత్తయ్య,వినోద్,బాలకృష్ణ,భద్రయ్య,ఫిరోజ్,అబ్దుల్ వాహెబ్,ముస్తాక్ సోను,మోసిన్,షేక్ సద్దాం పాల్గొన్నారు .

# అరుణోదయ మెరిట్ స్కూల్లో సెలబ్రేషన్స్




పెనుబల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని వియం బంజర గ్రామంలో అరుణోదయ మెరిట్ స్కూల్ నందు మంగళవారం అన్యువల్ డే సెలబ్రేషన్స్ పాఠశాల యాజమన్యం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్కూలు ఆవరణంలో కరస్పాండెంట్స్ శ్రీను, శంకర్, ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ అద్వితీయ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ అర్థవంతమైన నృత్యాలు, నాటకాలు ప్రదర్శించి వివిధ రకాల వేషధారణలతో పాఠశాలలో పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ చదువుతో పాటుగా విద్యార్థులు సాంకేతిక రంగంలో అద్భుతమైన అవకాశాలు సాధించాలని అందుకు తమ వంతు కృషి తప్పక ఉంటుందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అరుణోదయ మెరిట్ స్కూల్ వేదికగా ఉంటుందని తెలిపారు. ఇందుకు గాను తల్లిదండ్రుల ప్రోత్సాహం స్కూల్ పై ఎల్లవేళలా ఉండాలని కోరారు. పాఠశాల అభివృద్ధి పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న స్కూలు యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్స్, టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ వీరహనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ




ఎర్రుపాలెం, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:

శ్రీ వీరహనుమాన్ విజయోత్సవ సంబరాలలో భాగంగా విశ్వహిందూపరిషత్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆదేశానుసారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈనెల 26వ తేదీన నూతన శ్రీ దాసాంజనేయ స్వామి, ధ్వజ శికర యంత్ర ప్రతిష్ట మహోత్సవం కలదు, ఈ సందర్భంగా శ్రీ వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీ శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం నుండి విశ్వహిందూ పరిషత్ జిల్లా కమిటీ సభ్యులు పింగళి శ్రీనివాస్ రావు ప్రారంభించారు. మండల కేంద్రంలోని శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయం ప్రతిష్ట ప్రచారం చేస్తూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామిని దేవాలయని దర్శించుకుని అక్కడ నుండి వెంకటాపురం మీదుగా బనిగండ్లపాడు గ్రామంలో రామాలయం అయ్యగారు విజయోత్సవ ర్యాలీకి స్వాగతం పలికి, రాళీగా వచ్చిన భక్తులకు శీతల పానీయం అందజేశారు. స్వామివారికి పూజ చేసి హారతి ఇచ్చారు. నూతనంగా నిర్మాణం అవుతున్న రామాలయం ని భక్తులు సందర్శించారు. తదుపరి తక్కెళ్ళపాడు గ్రామంలో రామాలయం, సాయిబాబా మందిరం దర్శించుకుని తదనంతరం మీనవోలు గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయం దర్శించుకుని, పెద్ద గోపవరం క్రాస్ రోడ్ లో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం దర్శించుకున్నారు. ఇక్కడ నుండి మండల కేంద్రానికి చేరుకొని గ్రామంలోని పురవీధుల్లో శ్రీ దాసాంజనేయ స్వామి గుడి ప్రతిష్ట ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు పసుపులేటి రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు పురం వెంకటరమణ, కుడుముల అశోక్ రెడ్డి, కాసిన ఉపేంద్ర, సూరం శెట్టి రాజేష్, నాగబాబు, రాందేని నాగబాబు, నల్లపూ ఉదయశ్రీ, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## పెద్దమండవలో నిల్వచేసిన ఇసుక సీజ్

ముదిగొండ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)

మండలపరిధిలో పెద్దమండవలో కొందరు మున్నేరులో నుండి ఇసుక తోడేస్తూ అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. ఇసుక అక్రమదారులు ట్రాక్టర్లతో రవాణా చేస్తూ,ఇండ్ల మధ్యనే భారీగా డంపు చేసి ఇసుక అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు.



# ఓటరు చైతన్యం కొరకు చేపట్టిన చైతన్య యాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటువేసేలా, ఓటర్లలో చైతన్యం కొరకు జిల్లా వ్యాప్త యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కొరకు కల్లూరు మండలం, చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి. సుధాకర్ రావు చేపట్టిన చైతన్య యాత్రను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు ఉన్న ప్రతి పౌరులు తమ ఓటుహక్కు వినియోగించాలని ఆయన అన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకున్న కూలీలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను జిల్లా స్థాయి, మండల స్థాయి మరియు గ్రామీణ స్థాయి సిబ్బందిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

## నాభి శిల, ధ్వజస్తంభం పూజ, ముత్యాలమ్మ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమాలు

(మొదటి పేజి తరువాయి)



గ్రామంలోని దంపతులు పెద్ద ఎత్తున పూర్ణాహుతి హోమం, పూజా కార్యక్రమాలలో పాల్గొని పూర్ణహుతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాత తాళ్లూరి రాంప్రసాద్ రజిని లు ఏర్పాటు చేయగా డాక్టర్ మల్లెల వెంకటేశ్వర్లు, కోటి అప్పారావు,గుగ్లోత్ పద్మ మంగ్య నాయక్ ప్రారంభించారు.

దాతల సహకారంతో భూదేవి విగ్రహాలను వితరణగా అందజేశారు. సాయంత్రం బలిహరణ, అష్టదిగ్బంధనం అనంతరం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించారు. గ్రామమంతా ఆడపడుచులతో, బంధుమిత్రులతో, భక్తి భావంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పూజారులు చల్లా రామశాస్త్రి సాయికుమార్ శర్మతో పాటు అర్చకుల బృందం కార్యక్రమాలను నిర్వహించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

వైరా, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా లో పల్లిపాడు నుండి వైరా వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినది. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ప్రకారం తల్లాడ మండలం, వెంగన్నపేట గ్రామంలో పాలకుర్తి ప్రసాద్ (24) తండ్రి జాన్ ఏసు (50)





వెంగన్నపేట గ్రామంలో పంచాయితీ కార్మికునిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో ప్రసాద్ అమ్మమ్మ వాళ్ళ ఊరు కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి ప్రసాద్, తండ్రి జాన్ ఏసు ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరినారు. జాన్ యేసుని లాలాపురంలో దింపి తిరిగి వస్తుండగా సుమారు రాత్రి 10 గంటల సమయంలో ఎచ్ పి బంక్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. పాలకుర్తి ప్రసాద్ కి తలకి తీవ్ర గాయాలు కావటం వలన అక్కడికి అక్కడే చనిపోయాడు. విశయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఖమ్మం ఆస్పత్రికి తరలించినారు. వాహనం వివరాలు కొరకై పోలీస్ వారు దర్యాప్తు చేస్తున్నారు, వివరాలు తెలియాల్సి ఉంది.

# కార్మిక హక్కుల రక్షణకై పోరాడండి

## -ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి

## -మేడే పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి.

ఖమ్మం మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాడాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్లో 138వ మేడే దినోత్సవ గోడ ప్రతులను స్థానిక ఏఐటియుసి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అనేది పోరాట స్ఫూర్తికి చిహ్నమని పని గంటల తగ్గింపు కోసం మొదలైన పోరాటం అనేక ఉద్యమ పోరాట విజయాలను అందించిందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారి 104 ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి నేతృత్వంలో కార్మికోద్యమం మొదలైందన్నారు. కమ్యూనిస్టు నేత సింగారవెలిశెట్టి 1923లో ఎర్ర జెండాను ఎగురవేశారని ఆ రోజు నుంచి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, కార్మిక హక్కుల రక్షణ కోసం, సాధన కోసం ఎర్ర జెండా నీడన ఏఐటియుసి పోరాడుతుందన్నారు. 180 దేశాలలో నిర్వహించుకునే మేడే ఉత్సవాలు కార్మిక హక్కుల రక్షణ దినోత్సవంగా పాటించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ. తోట రామాంజనేయులు, నాయకులు రావి శివరామకృష్ణ, ఎండి జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు, పోటు పూర్ణచందర్రావు, మేకల రవి పాల్గొన్నారు




## కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో

# బూత్ స్థాయి సమావేశం

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి.



కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులకు తెలంగాణలో ఓట్లు అడిగే పరిస్థితి లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం యదులాపురం శ్రీధర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ కూడా తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిందనే భావనలో ప్రజలు ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా బిజెపిని గెలిపించాలని మూడవసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో కేంద్రంలో రానున్న నేపథ్యంలో తెలంగాణలో కూడా సింహభాగం పార్లమెంటు సీట్లను నరేంద్ర మోడీకి అందించాలని తెలంగాణ ప్రజలలో బలమైన ఆకాంక్ష కనపడుతున్నదని ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయి అధ్యక్షులు ఇంటింటి ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహించి ఓట్లను అభ్యర్థించాలని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు వారి యొక్క పాలన విజయాలు ప్రజల మనసులను చూర గొ న్నాయని కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే ఖమ్మం పార్లమెంటులో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయం ఖాయమని శ్రీధర్ రెడ్డి దిమా వ్యక్తం చేశారు ఖమ్మం రూరల్ మండలంలో నూతన ఉత్సాహంతో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ పరిశీలకులు కనకాల వెంకటరామయ్య, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్రావు, జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, బి జెపి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాగరాజు, సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, కన్నేటి కోటయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సత్తి నాగరాజు, సీనియర్ నాయకులు వేకినాటి రాంబాబు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాసరావు, జాటోతు మధునాయక్, పృథ్వి నాయక్, కొమరాబత్తిని వెంకన్న, బానియా నాయక్, ఉపేందర్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో

# వీర హనుమన్ శోభాయాత్ర

ఖమ్మం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి



ఖమ్మం నగరంలో మంగళవారం మూడవ పట్టణం ఆంజనేయ స్వామి విగ్రహం వద్దనుండి హనుమాన్ జయంతి సంద ర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమన్ శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు . సుమారుగా 500 మంది దాకా హనుమాన్ భక్తులు పాల్గొని ఈ శోభాయాత్రను విజయవంతం చేశారు . ఈ హనుమన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ గాంధీ చౌక్ నుండి ఉమెన్స్ కాలేజ్ రోడ్డు , ట్రంక్ రోడ్ , పి.ఎస్.ఆర్ రోడ్ , కిన్నెరసాని థియేటర్ , వెంకటగిరి బ్రిడ్జ్ , ముత్యాలమ్మ గుడి సెంటర్ , ప్రభాత్ టాకీస్, జీవిమల్ రోడ్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ , వైరా రోడ్డు , ఇల్లందు క్రాస్ రోడ్ , పర్ణశాల రామాలయం వరకు డీజే సౌండ్ తో , హనుమాన్ వీరా నృత్యాలతో ఎంతో భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

## నామా గెలుపుతోనే జిల్లా అభివృద్ధి

కారేపల్లి,ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి:

ఖమ్మం పార్లమెంట్ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ..కారు గుర్తుకు ఓటు వేసి నామాని గెలిపించాలని విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఈ సంద ర్భంగా బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై పార్లమెం టులో వాదిస్తూ తెలంగాణకు రావాల్సిన నిధుల పై తమ గలాన్ని గట్టిగా వినిపించే నాయకుడు మన నామ నాగేశ్వరరావు అని అన్నారు.తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు నామాను పార్లమెంట్ కు పంపించాలని బత్తుల శ్రీనివాస్ ఓటర్లను కోరారు.

# పరకాల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

## పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా పరకాలలో మారిన పోలింగ్ కేంద్రలైన రాజిపేట, అంబేద్కర్ భవనలలో ఏర్పాటు చేసిన 47, ఉర్దూ మీడియం పాఠశాలలోని 48, 50 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలలో ఓటర్లు ఇబ్బందులు పడకుండా తాగునీరు, విద్యుత్, ర్యాంపు, తదితర సదుపాయాలను ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో ఛాంబర్లో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవిఎం లను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల పురపాలక కమిషనర్ నర్సింగం, ఎంపీడీవో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ శోభ యాత్ర

### పాల్గొన్న అరూరి రమేష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ పరిధిలోని రంగశాయిపేటలో గల మహంకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణం వద్ద, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ అధ్వర్యంలో చేపట్టిన హనుమాన్ శోభ యాత్రలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో బిజెపి హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జీ ప్రదీప్ రావు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నాయకులు అభినవ్ భాస్కర్, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ అబద్దాలతో రాజకీయ పబ్బం గడుపు కోవాలని చూస్తుంది

### భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి..

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అబద్దాలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు తక్కళ్లపెల్లి శ్రీనివాస రావుతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల పరిశీలకులు మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరువనున్నట్లు వెల్లడించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దతుగా సుమారు లక్ష మంది పాల్గొననున్నట్లు తెలిపారు. సభకు తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో 2లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఘన విజయం సాధించ బోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని దాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. మోదీ ప్రభుత్వం అన్నీ వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు. బీజేపీ పార్టీ వామపక్ష భావ జాలన్ని, అంబేద్కర్ వాదాన్ని అణచి వేస్తోందని అన్నారు. అందుకే దేశ వ్యాప్తంగా అందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధమయ్యారని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ విష ప్రచారాన్ని చేస్తోందని ఈ దుర్మార్గాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జనగామ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
దామెర మండలం పులుకుర్తి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిషేక పూజాదులు నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు మెంతుల రాజు, పెరుక సత్యం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, ఓబిసి మహోత్సవ మండల అధ్యక్షులు పెంచాల జగన్, యువ మోర్చా జిల్లా కోశాధికారి సూర చందర్, పెరుక శీను, పెరుక వేణు, ఈదునూరి పవన్, ఈదునూరి రాకేష్ ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
దామెర మండలం పులుకుర్తి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేల, అధికారులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి
బుధవారం మధ్యాహ్నం 3:00గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు.